# నినాదం
నిఖార్సైన జర్నలిజం

గురువారం
13 జూన్ 2024
తెలంగాణ ప్రాంతీయం




ప్రాణహిత ప్రాజెక్టును నిర్మిస్తే

## ఉత్తర తెలంగాణకు మేలు



**- హైదరాబాద్ రిటైర్డ్ ఇంజనీర్ల సంఘం**

**సిర్పూర్, జూన్ 12(నినాదం న్యూస్):** **సిర్పూర్** నియోజకవర్గం లోని కౌటాల మండలం తుమ్మిడి హెట్టి వద్ద గల ప్రాణహిత పరిసర ప్రాంతాలను హైదరాబాద్ రిటైర్డ్ ఇంజనీర్ల సంఘం ప్రతినిధుల బృందం బుధవారం పరిశీలించంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాణహిత ప్రాజెక్టు పనులు చేపడితే తుమ్మిడి హెట్టి నుండి ఎల్లంపల్లి వరకు గ్రావిటీ ద్వారానే నీటిని తరలించవచ్చని, ఈ విషయంలో ఇరిగేషన్ అధికారులకు మరియు ముఖ్యమంత్రి కి ప్రజెంటేషన్ ఇస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ వచ్చే శాసన సభ సమావేశాలలో ఈ అంశాన్ని లేవనెత్తుతామని , 60 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం కేటాయించడానికి సిద్ధంగా ఉన్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఇంజనీర్స్ అసోసియేషన్ మాజీ ప్రెసిడెంట్, ఎస్ఈ భీమయ్య, పుల్లారెడ్డి, శ్రీరామ్ రెడ్డి, చీఫ్ ఇంజనీర్ రిటైర్డ్ రఘుమా రెడ్డి, వెంకటయ్య, రిటైర్డ్ ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ హన్మంత్ రెడ్డి, రిటైర్డ్ ఇరిగేషన్ ఇంజనీర్ పాత వెంకట రమణ, రవీంద్రనాథ్, పాల్గొన్నారు.

## బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి

-వివరాలు లోపలి పేజీల్లో

## కరెంటు మంచిగా వస్తుందా..

-ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం ఎలా ఉంది..
-మహిళా సంఘాలతో బస్సులు కొనుగోలు చేయించే ఆలోచన చేస్తున్నాము
-రాష్ట్రంలో 92 శాతం ఉన్న బలహీనవర్గాలు ఆర్థికంగా అభివృద్ధి చెందటమే మా ప్రభుత్వ లక్ష్యం.
-6 గ్యారంటీల్లో ఐదు అమలు చేశాం
-మా ప్రభుత్వంలో ఉద్యోగులకు ప్రతినెల మొదటి తేదీన వేతనాలు
-బస్సులో ప్రయాణించి, మహిళలతో ముచ్చటించిన రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



ఖమ్మం, జూన్ 12, ( నినాదం న్యూస్): కరెంటు మంచిగా వస్తుందా..ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ఎలా ఉంది..ఎన్నిసార్లు ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు? అంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు బుధవారం సాయంత్రం ఖమ్మం పాత బస్టాండ్ నుంచి బోనకల్లు మండలం జగన్నాధపురం వరకు సామాన్యుడిలా ప్రయాణం చేస్తూ స్థానికులను పలు అంశాలపై ఆరా తీశారు. సామాన్యుడిలా టికెట్ కొనుక్కొని పల్లె వెలుగు బస్సులో డిప్యూటీ సీఎం ప్రయాణించడం అందరి దృష్టిని ఆకర్షించింది. నాగులవంచ గ్రామానికి చెందిన జానమ్మ, అనంతమ్మలతో డిప్యూటీ సీఎం ముచ్చటించారు. డిప్యూటీ సీఎం ప్రశ్నలకు వారు ఇరువురు స్పందిస్తూ 'బడి, గుడి, పేరంటాలకు ఉచితంగా బస్సులో వెళ్లడం మూలంగా డబ్బులు మిగులుతున్నాయి, ఆర్థికంగా కొంత వెసులుబాటు కలుగుతోంది' అని సంతోషంగా సమాధానం ఇచ్చారు. ఈ క్రమంలో ఉచితంగా ప్రయాణం చేసే మహిళలకు జారీ చేస్తున్న జీరో టికెట్ల విధానం గురించి కండక్టర్ శైలజను డిప్యూటీ సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికంగా మీడియాతో మాట్లాడుతూ, డిప్యూటీ సీఎం పలు అంశాలు వెల్లడించారు. ఫ్రీ బస్సులు వాడుకుంటున్న మహిళలు చాలా సంతోషంగా ఉన్నారని భట్టి విక్రమార్క తెలిపారు. మహిళలకు రాష్ట్రంలో ఉచిత ప్రయాణం అమలు చేయడం వల్ల ఆర్టీసీ బలోపేతం అవుతున్నదని, కొత్తగా 300 పైగా బస్సులు కొనుగోలు చేశారని అన్నారు. అంతేకాకుండా ఆర్టీసీ విస్తరణకు దోహదపడుతున్నదని ఆయన అన్నారు. ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణంతో ప్రయాణికుల సంఖ్య బస్సుల్లో పెరిగినందున కొత్త బస్సులు కావలసిన అవసరం ఏర్పడుతున్నదని డిప్యూటీ సీఎం వివరించారు. స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు రుణాలు ఇప్పించి వారితో బస్సులు కొనుగోలు చేయించి వాటిని ఆర్టీసీలో పెట్టాలన్న ఆలోచన చేస్తున్నామని ఆయన తెలిపారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. రాష్ట్రంలో 92 శాతం ఉన్న బలహీన వర్గాలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ప్రభుత్వ పనితీరు ఉంటుందన్నారు. ఈ -మిగతా 2లో

## ప్రభుత్వ ఆశయాలను నెరవేర్చాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**



**జగిత్యాల, జూన్ 12(నినాదం న్యూస్):** ప్రభుత్వ ఆశయాలను, తల్లి దండ్రుల కళలను నెరవేర్చాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున స్థానిక వివేకానంద గ్రౌండ్, సారంగాపూర్ మండలం కొనపూర్ లలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్, జడ్పీ చైర్ పర్సన్ , శాశన మండలి సభ్యులు, శాసన సభ్యులు, అధికారులు పాల్గొన్న సమావేశంలో విద్యార్థులకు ఉచిత ఏకరూప దుస్తులు, పాఠ్య నోటు పుస్తకాలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరం ప్రారంభోత్సవం తొలి రోజున విద్యార్థులకు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. 591 పాఠశాలలోని విద్యార్థులకు మొదటి దశలో సుమారు 62000 , పాఠ్య, నోటు పుస్తకాలు 4,04,088 ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించడానికి అమ్మ ఆదర్శ కమిటీల నేతృత్వంలో 591 పాఠశాలల్లో రు. 43.50 కోట్ల వ్యయంతో విద్యుత్, మంచినీరు, టాయ్ లెట్స్, మైనర్, మెజర్ మరమ్మత్తులు చేయడం జరుగుచున్నవి అని తెలిపారు. అన్యమైన విద్యా బోధన అందించేందుకు శిక్షణ పొందిన అధ్యపకులచే బోధన చేయడం జరుగుచున్నవి తెలిపారు. త్వరలో ఉపాధ్యాయు లకు పదోన్నతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు ప్రభుత్వం అందించే సౌకర్యాలను అందిపుచ్చుకొని జిల్లాకు, రాష్ట్రానికి, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుక రావాలని కోరారు. జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత మాట్లాడుతూ, విద్యను ఎవరు కూడా దొంగిలించుక పోరని, చదువుతో ఉన్నట్ స్థానాలు సంపాదించవచ్చని అన్నారు. మహిళా సంఘాలు అందిస్తున్న సేవలను కొనియాడారు. తన చిన్న నాటి సంఘటనలు గుర్తు చేస్తూ ఆ కాలంలో యూనిఫాం లు ముఖ్యమైన సందర్భాలలో తల్లిదండ్రులు కుట్టించే వరని తెలిపారు. ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు మెరుగైన బోధన అందించడమే ముఖ్యమనీ అన్నారు. పాఠశాలలో గతంలో చేపట్టిన పనులతో పాటు అమ్మ ఆదర్శ పాఠశాలల కనీస సౌకర్యాలు కల్పనను ప్రభుత్వం పనులకు నిధులు మంజూరు చేసిందని తెలిపారు. ప్రైవేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు తీర్చి దిద్దడం ప్రభుత్వ ఉద్దేశ్యమని అన్నారు. మారుమూల ప్రాంతాలలో మూసివేయబడిన పాఠశాలలను తిరిగి ప్రారంభించడం జరగాలని కోరారు. జగిత్యాల శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ, అమ్మ ఆదర్శ పాఠశాలల క్రింద 420 పాఠశాలల్లో మరమ్మత్తులు చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు. ప్రతీ ఒక్క విద్యార్థి చదువులో రాణించి ఉన్నత స్థానాలను పొందాలని అన్నారు. అంతకు ముందు రాష్ట్ర గీతం , జ్యోతీ ప్రజ్వలన తో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు ఉచిత ఏక రూప దుస్తులు, పాఠ్య, నోటు పుస్తకాలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విఆర్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తమ్మిశెట్టి శివకృష్ణ నియామకం



**మహేశ్వరం, జూన్ 12 (నినాదం న్యూస్) :**
వడ్డెర రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తమ్మిశెట్టి శివకృష్ణ నియామకం అయినట్లు ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గుంజి సంతోష్ కుమార్ తెలిపారు. బుధవారం వి ఆర్ పి ఎస్ ప్రధాన కార్యాలయంలో ముఖ్య నాయకుల సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం తమ్మిశెట్టి శివకృష్ణను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించి ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా గుంజి సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఉన్నత విద్యావంతులు, బాధ్యతాయుతంగా ఉండే వ్యక్తి శివకృష్ణ కు బాధ్యతలు అందించినట్లు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శి శివకృష్ణ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతను అప్పజెప్పినందుకుగాను సంతోష్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవితో నాకు మరిన్ని బాధ్యతలు పెరిగాయని, వడ్డెర జాతి ఐక్యత కోసం, మనుగడ కోసం నా వంతుగా కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో వీఆర్పీఎస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కసిరెడ్డి సమక్షంలో విజయ్ రాథోడ్ జన్మదిన వేడుకలు



**మహేశ్వరం, జూన్ 12 (నినాదం న్యూస్) :**
కల్వకుర్తి నియోజకవర్గం .అమనగల్లు మండలంలోని మేడిగడ్డ తండా గ్రామపంచాయతీ కి చెందిన కాంగ్రెస్ పార్టీ మరియు.కె.ఎన్.ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ జన్మదిన వేడుకలు అమనగల్లు లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి గారి సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి సార్ గారి సమక్షంలో కేకు ను ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులకు .ప్రజాప్రతినిధులకు పలువురికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి గారు .మరియు ప్రజాప్రతినిధులు .కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయ్ రాథోడ్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో అమనగల్లు మండల ఎంపీపీ అనిత విజయ్.వైస్ ఎంపీపీ జక్కు.అనంత రెడ్డి.ఎంపీటీసీ నిట్ట నారాయణ. మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుర్రం.కేశవులు.మండల పార్టీ అధ్యక్షుడు జగన్.పట్టణ అధ్యక్షుడు మనయ్య.మాజీ మండల అధ్యక్షుడు మండ్లి రాములు. నాయకులు కృష్ణ నాయక్.బాబా.అలీం.శ్రీశైలం.నజర్. కాలీమ్.ఫరిద్.తదితరులు పాల్గొన్నారు.

## బానావత్ చంద్రు నాయక్ పాత్ర చిరస్మరణీయం

**మహేశ్వరం, జూన్ 12 (నినాదం న్యూస్):**
కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం గాను గనుగు తండా పరిధిలోని గిరిజన నాయకుడు బానావత్ చంద్రు నాయక్ పాత్ర చిరస్మరణీయమని భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదుచౌహాన్, టిపిసిసి శ్రీనివాస్ గౌడ్, కొనియాడారు.భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బానావత్ శంకర్ నాయక్, గోప్య నాయక్, సేవ్య, రావి, రాజేష్, దరిద్రు, వాల్యా, బి. రెడ్యానాయక్, భీక్యా నాయక్, లాక్ పతి నాయక్, రాము, టిక్ లాల్,రాము చౌహాన్, క్రిష్ణ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దలు తో బాణావత్ చంద్ర నాయక్ 1వ వర్ధంతివేడుకలను పురస్కరించుకుని బాణావత్ ఉదయ్ కుమార్ కుటుంబ సభ్యు ఆధ్వర్యంలో నాయకుల, బంధువు, మిత్రుల, కుటుంబ సభ్యుల సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ... బాణావత్ చంద్ర నాయక్ పరిపూర్ణ నాయకుడని ఏ పరిస్థితుల్లోనైనా తన ధైర్య సాహసాన్ని కోలుకోలేదని ఆయన ఏదైనా నిర్ణయం తీసుకుంటే ఆ నిర్ణయానికి దృఢంగా నిలబడ్డారన్నారు.

# మీర్ పేట్ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

**మహేశ్వరం, జూన్ 12 (నినాదం న్యూస్) :**
తెలంగాణ రాష్ట్రంలోనే మహేశ్వరం నియోజకవర్గం మున్సిపాలిటీ ఆదర్శంగా తీర్చిదిద్దుతానని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం మన మీర్ పెట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో లెనిన్ నగర్ నుండి బడంగ్ పేట్ కమాన్ వరకు రూ. 50 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించిన మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రరెడ్డి,యం.యల్.సి సురభి వాణిదేవి, కార్పొరేటర్ లు అధికారులతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మీర్‌పేట్ మునిసిపల్ కార్పోరేషన్ మేయర్ యం.దుర్గా దీప్ లాల్ చౌహాన్,డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి,ఫ్లోర్ లీడర్లు అర్కల భూపాల్ రెడ్డి, కీసర గోవర్ధనరెడ్డి,కార్పోరేటర్లు సిద్ధాల లావణ్య బీరప్ప,సిద్ధాల లార్డు బీరప్ప,అనిల్ కుమార్ యాదవ్,సౌందర్య విజయ్,బాలమణి,సిద్ధాల పద్మ అంజయ్య,గజ్జెల రాంచెందర్, భీమరాజ్,గౌరి శంకర్,కో-ఆప్షన్ సభ్యులు రజాక్,పల్లే జంగయ్య,స్నేహలత,నగరపాలక సంస్థ అధికారులు కమీషనర్ బి.చంద్రశేఖర్, డి.ఈ.ఈ వెంకన్న,యస్.ఐ రమేష్,మీర్పేట్ బి.ఆర్.యస్ పార్టీ ప్రెసిడెంట్ అర్కల కామేష్ రెడ్డి,మహేశ్వరం నియోజకవర్గ మహిళా ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి ,వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్,డివిజన్ అధ్యక్షులు,బి.ఆర్.యస్ పార్టీ ముఖ్య నాయకులు శ్రీను నాయక్, సిరూర్ బాల్ రాజ్,నాయకులు చెవ్వ శ్రవణ కుమార్,మాధరి రమేష్, మహిళా అధ్యక్షురాలు సునీత బాల్ రాజ్, నాయకురాళ్లు పంతంగి మాధవి,లతా శేఖర్ స్థానిక కార్యకర్తలు సభ్యులు అభిమానులు సిబ్బంది నాయకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## హెచ్ఎంటి ఖాళీ స్థలం, కంపెనీని సందర్శించిన హెచ్ఎంటి స్థలం కబ్జాల నుండి కాపాడండి

**కుత్బుల్లాపూర్ నినాదం న్యూస్ :** నియోజక వర్గం లో దశాబ్దాల క్రితం ఏర్పాటు చసిన హెచ్ఎంటి కంపెనీని వందలాది ఎకరాల కాలి స్థలాలను బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి స్థానిక పార్టీ ముఖ్య నేతలతో కలిసి పరిశీలించారు. హెచ్ఎంటి స్థలం కబ్జాలకు గురవుతున్న సందర్భంగా ఆ ప్రాంతాలను సందర్శించి హెచ్ఎంటి కంపెనీ జనరల్ మేనేజర్ రాజబాబును కలిసి వివరణ తీసుకున్నారు. కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం పక్కన గల హెచ్ఎంటి స్థలంలో అధికార పార్టీ నాయకులు పెద్ద ఎత్తున కబ్జాలకు పాల్పడి ఆ ప్రాంతాన్ని జెసిబి లతో చదును చేస్తున్నారు. షాపూర్ నగర్ నుంచి జగద్గురు గుట్టకు వెళ్లే పైప్ లైన్ రోడ్ లో పెద్ద ఎత్తున వందల లారీలతో డంపింగ్ చేస్తున్న విషయాలను హెచ్ఎంటి జిఎం %ని% క్షుణ్ణంగా వివరించారు. అనంతరం ఆగ్రో ఇండస్ట్రీస్ కు సంబంధించిన స్థలాన్ని సందర్శించి ఆగ్రో కంపెనీ మేనేజర్ (ఎఫ్ ఎం డి) వెంకన్న ను కలిసి వివరణ తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో 125 డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత, 127 డివిజన్ అధ్యక్షులు పరిష వేణు, 128 డివిజన్ అధ్యక్షులు పత్తి సతీష్ కుమార్, 132 డివిజన్ అధ్యక్షులు పులి బలరాం తదితరులు పాల్గొన్నారు.

## మండల సమాక్య సమావేశానికి అస్సాం బృందం

**భీమదేవరపల్లి జూన్ 12 (నినాదం న్యూస్) :**
బుదవారం రోజు హనుమ కొండ జిల్లా భీమదేవరపల్లి మండల భారతమాత మండల సమాఖ్య సమావేశంకు అస్సాం నుండి మోడల్ సి ఎల్ ఎఫ్ ఈ సి మెంబర్స్, సిబ్బంది హాజరు కావడం జరిగింది. మండల సమాఖ్య యొక్క ఈ సి సమావేశం గురించి మరియు సంఘాల యొక్క పనితీరు తెలుసుకున్నారు. ఇట్టి సమావేశానికి సెర్ప్ డైరెక్టర్ రవీందర్ రావు అడిషనల్ డి.ఆర్. డి. ఓ సుదీర్ డి. పి. యం. అనిల్ ,శ్రీకాంత్ ఏ. పి. యం. దేవానంద్. సి. సి. లు రామతార,బాలసుందర్,కర్ణాకర్,సదానందం,సతీష్,నాగమణి,ఓరుగల్లు మహాసమాఖ్య అద్యక్షురాలు అకౌంటెంట్ సి ఆర్ పి లు మరియు అన్నీ గ్రామ సంఘాల యొక్క ఈ సి మెంబర్స్ హాజరు అవడం జరిగింది.అస్సాం నుండి బ్లాక్ ప్రాజెక్ట్ మేనేజర్స్,ప్రెసిడెంట్స్ మరియు ఈ సి మెంబర్స్ పాల్గొన్నారు.



# కరెంటు మంచిగా వస్తుందా..

**మొదటి పేజీ తరువాయి....**సందర్భంగా ఖమ్మం పాత బస్టాండ్ లో పాతర్లపాడు గ్రామానికి వెళ్లే బస్సును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఎన్నికల్లో ఇచ్చిన 6 హామీల మేరకు అధికారంలోకి వచ్చి అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన గంటలోపే ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని మహిళలకు ప్రారంభించామన్నారు . ప్రతినెల రూ.300 కోట్లకు పైగా మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్న డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం, ఆర్టీసీకి చెల్లించడం వల్ల ఆ సంస్థ బలోపేతం అవుతున్నదని అన్నారు. కొత్త బస్సుల కొనుగోలు ఆర్టీసీ విస్తరణకు ఉచిత బస్సు పథకం ఎంతగానో దోహదపడుతున్నదని, గత ప్రభుత్వంలో ఆర్టీసీ ఉంటుందా? మూసివేస్తారా? అమ్మి వేస్తారా? ప్రతినెల జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా ఉండేది కాదని, ఆర్టీసీ అమ్మేస్తారన్న వార్తలు కూడా వచ్చాయని, అలాంటి దుస్థితిలో ఉన్న ఆర్టీసీని ఉచిత ఆర్టీసీ పథకం ద్వారా ప్రజా ప్రభుత్వంలో ఆర్థికంగా బలోపేతం చేశామని తెలిపారు. ఆర్టీసీకి ఉన్న అప్పులపై వడ్డీ రేట్లు తగ్గించడానికి ఆలోచన చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ రూట్లల్లో బస్సుల అవసరం ఉన్నాయా కూడా సర్వే చేయిస్తున్నామన్నా ఆర్థిక సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ సంపద సృష్టించి ఆ సంపదను ప్రజలకు పంచడానికి ప్రభుత్వం అడుగులు వేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్, జిల్లా కలెక్టర్ గౌతమ్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ వెంకన్న, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలం సందర్భంగా సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలి

**అల్వాల్, జూన్ 12 (నినాదం న్యూస్):** అల్వాల్ మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఇంచార్జి డిసి మల్లా రెడ్డి వర్షాకాలం సందర్భంగా స్థానిక కార్పొరేటర్లు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు జిహెచ్ఎంసి శానిటేషన్, టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్ అధికారులకు సూచనలు ఇచ్చారు. రాబోయే వర్షాకాలానికి సంబంధించి



చెరువుల, వరద నీటి కాలువల పూడికతీత, చెట్ల కొమ్మల కత్తిరింపు, మురికినీటి కాలువలను ఇసుక పేరుకు పోయిన ఇసుక తొలగించడం, కుక్కల బెడద, వీధిలైట్ల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా కిషోర్, ఏ ఎమ్ హెచ్ ఓ మంజుల, టౌన్ ప్లానింగ్ ఏసిపి సాంబయ్య, ఈఈ శ్రీకాంతి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పొన్నం ప్రభాకర్ నో విమర్శించే స్థాయి కౌశిక్ రెడ్డికి లేదు

- మోసగాళ్లకు మోసగాడు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి
- దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ గెలువు
- మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మి రెడ్డి



**జమ్మికుంట, జూన్ 12( నినాదం న్యూస్ ):**
తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేస్తున్న ఆరోపణల పై స్పందించిన జమ్మికుంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మేటి సమ్మి రెడ్డి సవాల్ విసురుతూ దమ్ము ధైర్యం ఉంటే నీ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్ళీ గెలువాలని లేదంటే నీవు చేసిన అరోపణల నిరూపణకు ఇల్లందకుంట శ్రీ సీతారాముల దేవస్థానంలో కుటుంబ సభ్యులతో గర్భ గుడి లోకి తడీ బట్టలతో ప్రవేశం చేయాలని డిమాండ్ చేశారు.బుధవారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి తమ తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత మూడు రోజులుగా రాష్ట్ర రవాణ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మీద నిరాదరణమైన అరోపణలు చేయడం కౌశిక్ రెడ్డి అవివేకానికి నిదర్శనం అన్నారు... ఎన్టిపిసి నుండి బుడిద లారీలు ఖమ్మం ఇతర ప్రాంతాలకు రవాణా జరుగుతుందని వే బిల్లులు లేకుండా లక్షలాది రూపాయల స్కాం జరుగుతుందని నిజానిజాలు తెలుసుకోకుండా అరోపణలు కౌశిక్ రెడ్డి చేస్తున్నాడని మండిపడ్డారు.. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు పెద్ద మోసగాడని, మోసగాళ్ళకు మోసగాడు కౌశిక్ రెడ్డి నే అని సమ్మిరెడ్డి ఆరోపించారు...నడిరోడ్డు మీద లారీలకు అడ్డం తిరిగి దౌర్జన్యంగా అపి లారీ డ్రైవర్లను భయభ్రాంతులకు గురి చేసిన కౌశిక్ రెడ్డి పైన ఎందుకు కేసులు నమోదు చేయాలేదో పోలీసులు సమాధానం చెప్పాలని సమ్మిరెడ్డి డిమాండ్ చేశారు. 2018 సంవత్సరం అసెంబ్లీ ఎన్నికల్లో పాడి కౌశిక్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ బి ఫాం ఇప్పించింది పొన్నం ప్రభాకర్ అని ఆ కృతజ్ఞత లేనోడు పాడి కౌశిక్ రెడ్డి అని అన్నారు. నిబంధనల ప్రకారమే బుడిద రవాణా జరుగుతుందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఈ ప్రాంత మానేరు వాగు నుండి ప్రతి రోజు అక్రమంగా వందలాది ఇసుక లారీలు కౌశిక్ రెడ్డి కనుసన్నలలో రవాణా జరిగింది నిజం కాదా అని, ప్రతి రోజూ అక్రమంగా లక్షలాది రూపాయలు సంపాదించినది నిజం కాదా అని కౌశిక్ రెడ్డిని ప్రశ్నించారు...ఈ నెల 20న హైకోర్టు లో హాజరు కావాలని ఇప్పటికే కౌశిక్ రెడ్డి కి నోటీసులు వచ్చాయని ఇలాగే లేని పోనీ ఆరోపణలు చేస్తే ఉన్న పదవి పోయే అవకాశం ఉందని హితువు పలికారు...మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించే స్థాయి కౌశిక్ ది కాదని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సాయిని రవి, కౌన్సిలర్ దిడ్డి రాము, మాజీ వార్డ్ సభ్యులు చంద్రగిరి శ్రీనివాస్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ కోఆర్డినేటర్ చిన్నింటి నాగేంద్ర, మైస మహేందర్, గడ్డం దిక్షిత్, పొనగంటి విష్ణు, కాగితం శ్రీనివాస్, వావిలాల శ్రీనివాస్, సతీష్ తదితరులు పాల్గొన్నారు...

# మాదారం రామాలయంలో ప్రత్యేక పూజలు



**కారేపల్లి, జూన్ 12 (నినాదం న్యూస్):**
సింగరేణి మండలం మాదారం గ్రామంలో గల రామాలయం నందు సుబ్రమణ్య స్వామి హెూమం ఘనంగా నిర్వహించారు. ఎంపీటీసీ రూప నాగేశ్వరరావు దంపతుల కుమారుడు శ్రీ సౌమిత్ చే ఈ హెూమం నిర్వహించారు. ఆలయ పూజారి సురేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక హెూమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి సురేష్ శర్మ ఈ హెూమ విశిష్టతను తెలుపుతూ.. సుబ్రహ్మణ్య స్వామిని పూజించడం వల్ల కలిగే ప్రయోజనాలు తెలుపుతూ, సుబ్రహ్మణ్య భగవానుని ఆరాధించడంలో మొదటి అతి ముఖ్యమైన ప్రయోజనం కుజ లేదా మాంగళిక దోషాల పరిష్కారం అవుతాయన్నారు. ఈ హెూమం నిర్వహించే వారికి భగవంతుడు అజ్ఞానాన్ని పోగొట్టి జ్ఞానాన్ని ఇచ్చే గురువుగా పరిగణించబడ్డాడు అని అన్నారు. అతని గుహ అని కూడా పిలుస్తారు, అతను తీవ్రమైన అనారోగ్యాలను తొలగిస్తాడు, మరియు మంచి ఆరోగ్యం బలాన్ని ఇస్తాడన్నారు. మీ కుటుంబం సుబ్రహ్మణ్య భగవానుడి రక్షణను పొందుతుందని, అడ్డంకులు ప్రమాదాల నుండి రక్షింవబడతారన్నారు. సుబ్రహ్మణ్య షష్టి అనేది శివుడు మరియు పార్వతి కుమారుడైన లార్డ్ సుబ్రహ్మణ్య (సుబ్రహ్మణ్య)కి అంకితం చేయబడిన హిందూ పండుగ అన్నారు. ఇది మార్గశిర మాసంలో శుక్ల పక్షంలో ఆరవ రోజు (షష్టి) వస్తుందని తెలుపుతూ భక్తులు సుబ్రహ్మణ్య స్వామి ని ప్రసన్నం చేసుకోవ డానికి అనుగ్ర హాన్ని పొందేందుకు ఉపవాసాలు చేస్తారన్నారు. ఈ హెూ మం కార్యక్రమంలో రనేష్ రైవత్, గుర్రం కిట్టు, చాగంటి అభిలాష్, దొడ్డపూడి గౌతమ్, నిఖిల్, ఆలయ కమిటీ సభ్యులు,ప్రజలు పాల్గొన్నారు..

# ఆర్ఎంపీలకు స్ట్రాంగ్ వార్నింగ్

**- పరిమితులకు మించి వైద్యం చేయవద్దని మెడికల్ ఆఫీసర్ల హెచ్చరిక**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిథి (నినాదం):**
ఆర్ఎంపీలు పరిమితులకు మించి వైద్యం చేస్తూ రోగుల ప్రాణాల మీదకు తెస్తున్నారని, ఇకపై అలా చేస్తే ప్రభుత్వ పరమైన చర్యలు ఉంటాయని చర్ల మండల వైద్యాధికారులు గ్రామీణ వైద్యులను హెచ్చరించారు. కొయ్యూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్ అధ్యక్షతన బుధవారం చర్ల మండల పరిధిలోని ఆర్ఎంపి, పిఎంపీలతో వైద్యుల బృందం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి సూచనలతో ఈ సమావేశం నిర్వహించినట్లు వైద్యాధికారులు తెలిపారు. గ్రామీణ వైద్యులు తమ పరిధి మించి వైద్యం చేయరాదని, వారి వద్దకు వచ్చే ప్రతీ జ్వరం కేసును రిజిస్టర్‌లో నమోదుచేసి వాట్సాప్ గ్రూప్ ద్వారా సంబంధిత చర్ల, కొయ్యూరు, సత్యనారాయణ పురం వైద్యాధికారులకు తెలియజేయాలని చెప్పారు. అధిక డోసు యాంటి బయాటిక్స్ వాడవద్దని, ముఖ్యంగాస్టెరాయిడ్స్ వాడవద్దని చెప్పారు. రెండు రోజులలో జ్వరం తగ్గకుంటే ఆ రోగులను దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి పంపించాలని చెప్పారు. పరిధి మించి వైద్యం చేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ఇష్టమొచ్చినట్లుగా మందులు వాడి రోగుల ప్రాణాల మీదకు తెచ్చి తదుపరి ఆ కేసులను ప్రభుత్వ ఆసుపత్రులకు పంపిస్తున్నారు. అప్పటికే పరిస్థితి విషమించి రోగులకు ఏమైనా అయితే తమకు ఏమీ సంబంధం లేదని గ్రామీణ వైద్యులు తెలివిగా తప్పించుకొనే ప్రయత్నం చేస్తున్నారని, ఇది మానుకోవాలని సున్నితంగా హెచ్చరించినట్లు సమాచారం. ల్యాబ్ నిర్వాహకులు ఖచ్చితమైన రిపోర్టులు ఇవ్వాలని, నిర్ధారిత ఎలిస్సా పరీక్షతోనే డెంగ్యూ జ్వరంగా ప్రకటించాలని సూచించారు. తప్పుడు రిపోర్టులతో ప్రజలను భయాందోళనలకు గురి చేయవద్దన్నారు. ఈ సమావేశంలో సత్య నారాయణపురం వైద్యాధికారి డా. దివ్య నయన, చర్ల సిహెచ్‌సి వైద్యాధికారి డా. సాయి వర్ధన్, డిపిఎంఓ చింతా సత్యనారాయణ, సిహెచ్ఓ రామలక్ష్మి, హెచ్ఈఓ వేణు గోపాలకృష్ణ, హెల్త్ సూపర్వైజర్ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతినగర్ ఆశ్రమంలో కొత్త శోభ

**-మామిడి తోరణాలతో కొత్త సంవత్సరానికి స్వాగతం**

**-ముమ్మరంగా సాగుతున్న అడ్మిషన్లు ప్రక్రియ**



**కారేపల్లి, జూన్ 12 (నినాదం న్యూస్):**
కారేపల్లి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామ పంచాయతీలో ఉన్న శాంతినగర్ ఆశ్రమ పాఠశాల పేరుకే ఆశ్రమ పాఠశాల విద్యా విధానాలు, ఉపాధ్యాయుల విద్యా బోధన కార్పొరేట్ పాఠశాలల కంటే పెద్ద ఎత్తున కొనసాగుతుంది. ఈ ఏడాది నూతన విద్యా సంవత్సరం బుధవారం అంగరంగ వైభవంగా ప్రధానోపాధ్యాయుడు బానోతు నామా నాయక్ ఆధ్వర్యంలో ప్రారంభమైంది. పాఠశాల చుట్టూరా పచ్చని మామిడి తోరణాలు, అరటి చెట్లు విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలికాయి. గత ఏడాది కంటే ఈ ఏడాది పది రేట్లు నూతన అడ్మిషన్ల ప్రక్రియ పెరిగింది. ఈ పాఠశాలలో గడిచిన సంవత్సరంలో 100% ఫలితాలు సాధిస్తుండటంతోనే కొత్త అడ్మిషన్ల ప్రక్రియ పెరుగుతుందని ఉపాధ్యాయులతో పాటుగా స్థానికులు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, బోధనేతర సిబ్బంది,ఉపాధ్యాయుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు..

## కారు బైక్ ఢీకొనగా వ్యక్తికి తీవ్ర గాయాలు



**పెనుబల్లి జూన్ 12 ( నినాదం న్యూస్) :**
పెనుబల్లి మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఎన్టీఆర్ జిల్లా రామచంద్రపురం గ్రామానికి చెందిన మరీదు నాగరాజు అనే వ్యక్తి పెనుబల్లి గ్రామంలోని బంధువుల ఇంటికి వెళ్ళి తిరిగి రామచంద్రాపురం బైక్ పై వెళు తున్న క్రమంలో సీతారామపురం వద్ద జాతీయ రహదారిపై గుర్తు తెలియని కారు ఢీ కొట్టడంతో బైక్ పై వెళుతున్న నాగరాజుకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు హుటాహుటిన పెనుబల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం బాధితుడికి మెరుగైన వైద్యం కోసం తిరువూరు కి తరలించారు. వి యం బంజర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**-ఎంపీపీ శకుంతల, జడ్పిటిసి జగన్**

**కారేపల్లి, జూన్ 12 ( నినాదం న్యూస్ ):**




పాఠశాల పునః ప్రారంభం, ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రమైన సింగరేణి గ్రామపంచాయతీలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీపీ, జడ్పిటిసి మాట్లాడుతూ.. పాఠశాల పున:ప్రారంభ నేపథ్యంలో గతంలో కంటే ఎక్కువగా విద్యార్థుల సంఖ్య ఉండే విధంగా ఉపాధ్యాయులు చూసుకోవాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యాబోధన ఉండాలని విద్యపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి విద్యార్థులను భవిష్యత్తు తరాల ఆశాజ్యోతి గా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలన్నారు.

# ప్రజా సమస్యలపై అధికారులను ప్రశ్నించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజిగిరి, జూన్ 12**
**(నినాదం న్యూస్):**
మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని అన్ని డివిజన్ ల జలమండలి సంబంధిత డ్రైనేజీ , త్రాగునీరు ప్రజా సమస్యలపై బుధవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బస్తీ, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్ మాజీ కార్పొరేటర్ లతో కలిసి జలమండలి జనరల్ మేనేజర్ సునీల్ కుమార్ కు వినతిపత్రంను అందజేశారు. నియోజకవర్గంలో పేరుకుపోయిన డ్రైనేజ్ త్రాగునీరు సమస్యలను పరిష్కరించాలని, అదేవిధంగా బహుళ అంతస్తులకు డ్రైనేజ్ , త్రాగునీరు, మౌలిక సౌకర్యాలు లేకుండా అనుమతులు ఏ విధంగా ఇస్తారని ప్రశ్నించారు. ఇందులో ముఖ్యంగా



భరత్ నగర్ కౌకూర్ రాజు గృహకల్ప వాసులకు తాగునీరు సౌకర్యం కల్పించాలని, శరణ్ నగర్, గంగా ఎంక్లేవ్, ఎంఈసి కాలనీ, కావేరి ఎంక్లేవ్, తుర్కపల్లి, భరత్ నగర్, కౌకూర్ , మచ్చ బొల్లారం, అల్వాల్, వెంకటాపురం, యాప్రాల్, నేరేడ్ మెట్, వినాయక నగర్, మౌలాలి, కేసీఆర్ బస్తీ, హనుమాన్ నగర్, మల్కాజిగిరి, వాణి నగర్, గౌతమ్ నగర్ లోని పలు బస్తీ, కాలనీలలో నెలకొన్న జల మండలి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జలమండలి జనరల్ మేనేజర్ సునీల్ కుమార్ డీజీఎంలు భాస్కర్, సాంబయ్య, ఆశ్రిత, మేనేజర్ లు మల్లికార్జున్, శ్రీనివాస్, నవీన్, రమేష్, మల్కాజిగిరి లోక్ సభ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి రాగిడి లక్ష్మారెడ్డి, జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత అనిల్ కిషోర్ గౌడ్, మేకల సునీత రాము యాదవ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, రావుల అంజయ్య, జేఏసీ వెంకన్న, జీకే హనుమంతరావు, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, శోభన్, ఉస్మాన్, పలు కాలనీ, బస్తిల సంక్షేమ సంఘాల నాయకులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# షాపూర్ నగర్ పాదచారుల వంతెన వెంటనే ప్రారంభించాలి

**కుత్బుల్లాపూర్, జూన్ 12 (నినాదం న్యూస్):**
మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ చౌరస్తాలో పాదచారుల సౌకర్యార్థం ప్రభుత్వము లక్షలాది రూపాయలు వెచ్చించి ఏర్పాటుచేసిన పాదచారుల వంతెన నిర్మాణం పూర్తయి నెలలు గడుస్తున్న ప్రారంభానికి నోచుకోవడం లేదని స్థానిక బిజెపి నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా సోషల్ మీడియా ఆధ్వర్యంలో పాదచారుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన పాదచారుల వంతెనను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాదచారుల వంతెన నిర్మాణం పూర్తయి సంవత్సరం కావస్తున్న ప్రారంభం కి నోచుకోకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఇప్పటికైనా పాలకులు అధికారులు స్పందించి షాపూర్ నగర్ చివరి స్థానం ఏర్పాటుచేసిన పాదచారుల వంతెనను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ నాయకత్వంలో ప్రారంభిస్తామన్నారు. అనంతరం కుత్బుల్లాపూర్ జంట సర్కిల్ల కార్యాలయానికి వెళ్లి షాపూర్ నగర్ పాదచారుల వంతెనను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ బిజెపి నాయకులు కేశవ యాదవ్ పులి బలరాముల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సతీష్ రంగంపేట, అసెంబ్లి కన్వీనర్ సాయి జేవంత్, జాయింట్ కన్వీనర్



చంద్రశేఖర్, నిజాంపేట్ కన్వీనర్ సురేష్, కో కన్వీనర్ నాగరాజు, గుట్ట కన్వీనర్ రాము, చింతల్ కన్వీనర్ ప్రశాంత్, మరియు జూల సందీప్ లు పాల్గొన్నారు.

# బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి

**చేవెళ్ల జూన్ 12(నినాదం న్యూస్):-**
రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్ మండలం మహారాజ్ పేట్,గోపులారం గ్రామాలలో ఉన్నటువంటి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు,శ్రీ రేసు సత్తిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మండల అభివృద్ధి అధికారి వెంకయ్య గౌడ్ మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్ లు కలిసి బడి -బాట కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బడి ఈడు కు వచ్చిన పిల్లలందరినీ వారి తల్లిదండ్రులు బడిలో చేర్పించాలని,అక్షరం తోనే జ్ఞానమని



సూచించారు.పాఠశాల ఆవరణలో ప్రభుత్వం అందించే ఏక రూప దుస్తులు,ఉచిత పాఠ్య పుస్తకాలను అందించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో.... పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు యండి.తాహేర్ అలీ,ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయులు బాల్ రాజ్ పాఠశాల చైర్మన్ పద్మమ్మ,గ్రామ మాజీ సర్పంచ్ దోస్వాడ నర్సింహా రెడ్డి,మాజీ చైర్మన్ భద్రి, శ్రీకాంత్,పాఠశాల ఉపాధ్యాయులు సుమతి,సంగీత,అనసూయ,సరిత అశోక్,కృష్ణ,రియాజ్,రాజేందర్ రెడ్డి,గ్రామ మహిళ మండల సభ్యులు సుగుణ,సుజాత,అంగన్వాడి ఉపాధ్యాయురాలు సులోచన మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి తరలి వెళ్ళిన టీడీపీ నాయకులు

**మల్కాజిగిరి, జూన్ 12(నినాదం న్యూస్):**
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఏపీ నూతన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారంను పురస్కరించి హైదరాబాద్ నుండి కేసరపల్లి కి తెలంగాణ తెలుగు యువత రాష్ట్ర నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మల్కాజిగిరి నియోజకవర్గ సమన్వయకర్త, చింతల నరేష్ ముదిరాజ్ మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్ లో నేటి నుండి ప్రజా పాలన మొదలైందని, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెయ్యడం కేవలం కుటమి ప్రభుత్వం తోనే సాధ్యమని అన్నారు. రానున్న కాలంలో తెలంగాణలో కూడా పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేష్ యాదవ్, రాష్ట్ర నాయకులు సందీప్, అలీ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జలగం వెంగళరావు 25వ వర్ధంతి



**పెనుబల్లి జూన్ 12(నినాదం న్యూస్) :**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సర్దార్ జలగం వెంగళరావు 25 వ వర్ధంతిని పెనుబల్లి మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. స్థానిక బియ్యం బజార్ రింగ్ సెంటర్లో పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో సర్దార్ జలగం వెంగళరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అందించారు. అలాగే మండల పరిధిలో గంగదేవి పాడు గ్రామంలో మాలోతు రాధా కృష్ణ ఆధ్వర్యంలో దివంగత వెంగళరావు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జలగం వెంగళరావు తనయుడు మాజీమంత్రి జలగం ప్రసాద్ హాజరై జలగం వెంగళరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగా, రాష్ట్ర మంత్రిగా, కేంద్ర మంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కి, ఖమ్మం జిల్లాకి చేసిన మేలు సేవలను వివరించి గుర్తుచేసుకొని గొప్ప పరిపాలన దక్షుడని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు, చీకటి రామారావు, పంది వెంకటేశ్వరరావు, కాక వెంకటేశ్వర్లు, చీకటి చిన్న నరసింహారావు, షేక్ కరీముల్లా, మేకతొట్టి కాంతయ్య, మిట్టపల్లి కిరణ్ కుమార్, గోగినేని రమేష్, వంగ నిరంజన్ గౌడ్, పిల్లి నవజీవన్, వంగా వెంకటేశ్వర్లు, దొంతు మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను ఆదుకోవాలి

**-కార్పొరేటర్ శ్రావణ్**
**- మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్**



**మల్కాజిగిరి, జూన్ 12(నినాదం న్యూస్):**
జి.హెచ్.ఎం.సి ఇంచార్జి మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ కలిసి ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్యం, భోజనం యొక్క నాణ్యత, బోధనా సిబ్బంది సంఖ్య, పుస్తకాల అందుబాటు, పాఠశాలలో గోడల, తరగతి గదుల, టాయిలెట్ల మరమ్మత్తులు, స్కూల్ మానేజ్మెంట్ కొరకు బ్యాంకు అకౌంట్ పెట్టి డబ్బులు ఇవ్వడం తదితర సమస్యలు పరిష్కరించాలని బుధవారం మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ జిహెచ్ఎంసి ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ హెచ్.ఎం.డి.ఏ పరిధి లో ఉన్న సఫిలగూడ తదితర చెరువుల వద్ద కావాల్సిన సదుపాయల ( ఓపెన్ ఎయిర్ జిమ్స్, బండ్ నిర్వహణ, టాయిలెట్స్ నిర్వహణ మొదలైనవి) మరమ్మత్తులు చేయాలనీ కోరడం జరిగిందని తెలిపారు.

# విద్యావ్యవస్థలో పోటీ ప్రపంచానికి అనుగుణంగా చిన్నారులను తీర్చిదిద్దాలి

**కుత్బుల్లాపూర్, జూన్ 12 (నినాదం న్యూస్) :**
విద్యా వ్యవస్థలో పోటీ ప్రపంచానికి అనుగుణంగా చిన్నారులను తీర్చిదిద్దవలసిన బాధ్యత పాఠశాల యాజమాన్యాలు అధ్యాపకులపై ఉన్నదని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 32వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం డివిజన్ పరిధిలోని గ్రీన్ ఫీల్డ్ రోడ్డు లో నూతనంగా ఏర్పాటుచేసిన అమర కిడ్స్ ప్లే స్కూల్ ప్రారంభోత్సవము తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక దశలోని విద్యార్థులకు మానసిక ఒత్తిడి లేకుండా ఆటపాటలతో ప్రాథమిక స్థాయి విద్యను అందించాలని సూచించారు.